# ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు హర్షనీయం: ఎమ్మెల్యే కడియం

**వర్గీకరణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అమలైంది**

**మాదిగ ఉప కులాలకు ఉద్యోగ విషయంలో న్యాయం చేస్తాం**



వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును తాను స్వాగతిస్తున్నానని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని ఎన్ఎంఆర్ గార్డెన్‌లో ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ కులాల వర్గీకరణకు మాదిగ ఉప కులాల న్యాయమైన పోరాటానికి సుప్రీం కోర్టు చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చిందన్నారు. 1994 జూలైలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాల వర్గీకరణ ఉద్యమం ప్రారంభమైందని గుర్తు చేశారు. ఉద్యమం ప్రారంభమైన మొదటి రోజు నుంచి తీర్పు వెలువడిన ఆగస్టు 1వ తేదీ వరకు ఆ ఉద్యమం వెంట తాను ఉన్నానని కడియం పేర్కొన్నారు. దండోరా ఉద్యమానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించానని చెప్పారు. రాజకీయంగా అనేక విమర్శలు ఎదుర్కొన్న ప్రతిపక్ష దాడులు సైతం ఎదుర్కొన్నారని తెలిపారు. మూడు దశాబ్దాల కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన అన్ని ప్రభుత్వాలు వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో తీర్మానాలు కూడా చేశాయన్నారు. తాను సాంఘిక సంక్షేమ మంత్రిగా ఉన్నప్పుడే వర్గీకరణకు చట్టబద్ధత లభించిందన్నారు. వర్గీకరణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అమలైందని ఎమ్మెల్యే కడియం తెలిపారు. షెడ్యూల్డ్ కులాలను ఏబీసీడీలుగా వర్గీకరించి, ఆ జీవో ఆధారంగా ఆయా కులాలకు న్యాయం జరిగే విధంగా వాళ్ల వాటా వాళ్లు పొందే విధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాలుగేళ్లపాటు అమలు చేయడం జరిగిందన్నారు. 2004లో సుప్రీం కోర్టులో పిటిషన్ వేయడంతో రాష్ట్రాలకు వర్గీకరణ చేసే అవకాశం లేదని ఆ జీవోను రద్దు చేశారని తెలిపారు. ఉషా మేదర కమిషన్ వర్గీకరణ న్యాయబద్ధనమేనని, రాజ్యాంగ సవరణ ద్వారానే దీనిని చేయాలని నివేదిక ఇచ్చిందని ఎమ్మెల్యే కడియం గుర్తు చేశారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వర్గీకరణ సమర్థిస్తూ సుప్రీం కోర్టులో అఫిడవిట్ వేయడం జరిగిందన్నారు. సీనియర్ మోస్ట్ అడ్వకేట్ తో రాష్ట్ర వాదన వినిపించామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుకూలంగా ఉండడంతో అట్టడుగు స్థాయి వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందించాలని ఉద్దేశంతోనే సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. సుప్రీం కోర్టు తీర్పు కనుగుణంగా వర్గీకరణ అమలయ్యే విధంగా ఆర్డినెన్స్ కూడా తీసుకొచ్చి మాదిగ ఉప కులాలకు ఉద్యోగ విషయంలో న్యాయం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలియజేశారు. ఈ సమావేశంలో లింగాలఘణపురం, రఘునాథపల్లి మాజీ జడ్పీటీసీలు గుడి వంశీధర్‌రెడ్డి, బొల్లం అజయ్?, కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసనుపల్లి లింగాజీ, నాయకులు లింగాల జగదీశ్‌చందర్? రెడ్డి, బొల్లంపల్లి నాగేందర్, గణపతి తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశాలకు, పర్యటనకు నివేదికలు సిద్ధం చేయాలి

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్....**

**అన్ని శాఖల అధికారులు కార్యాచరణ ప్రణాళికలను సమావేశానికి తేవాలి**

కోదాడ ,ఆగస్టు3 (వాయిస్ టుడే ప్రతినిధి) కోదాడ పట్టణం లోని కాశీనాథం ఫంక్షన్ హాల్ లో ఈనెల 5న, హుజూర్నగర్ లో 6న విద్యా ,వైద్య, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులతో, రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ హుజూర్నగర్ పర్యటన సందర్భంగా నిర్వహించే సమీక్ష సమావేశాలకు అన్ని శాఖల అధికారులు కార్యాచరణ నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవర్ ఆదేశించారు .శనివారం కోదాడ,హుజూర్నగర్ ఆర్డీవో కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ముందస్తు సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆయా శాఖల్లో నెలకొని ఉన్న సమస్యలు పెండింగ్ లో ఉన్న పనులు ప్రస్తుతం జరుగుతున్న పనితీరు, భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యాచరణ తదితర అంశాల్లో అధికారులు నివేదికలతో మంత్రి సమావేశానికి హాజరు కావాలన్నారు. సమావేశానికి గైర్హాజరు అయితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రి ని పరిశీలించారు. అన్ని వార్డుల ను తిరిగి చూశారు. అక్కడ వున్న పెషట్లతో సేవలపై అడిగి తెలుసుకున్నారు.అవసరాలపై సిబ్బందితో మాట్లాడారు. మంత్రి పర్యటనను ఆదికారులు విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డిఓ సూర్యనారాయణ,శ్రీనివాసులు నీలు సువర్ణ రేఖ సతీష్, తాసిల్దార్ సాయి గౌడ, ఎంఈఓ సలీం షరీఫ్ ఏ ఈ హర్ష, డి సి హెచ్ ఎస్ డా: యస్. వేంకటేశ్వర్లు, మెడికల్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, డ్యూటీ డాక్టర్ చందా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగను ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకొండి..!

**ఎండోమెంట్ సెల్ (ధార్మిక పరిషత్)**
**బిజెపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ - పాలకుర్తి శేషగిరిరావు.**



వాయిస్ టుడే న్యూస్, జులై 03 మేడిపల్లి : మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ప్రతి సంవత్సరం జరుపుకునే ఆషాడ మాస బోనాల పండుగను ప్రజలందరూ ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకోవాలని ఎండోమెంట్ సెల్ (ధార్మిక పరిషత్) బిజెపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ పాలకుర్తి శేషగిరిరావు అన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం

**గజమాలతో ఘన స్వాగతం పలికిన కమలాపురం గ్రామ ప్రజలు**





ముదిగొండ మండలం, ఆగస్ట్ 3, వాయిస్ టుడే : మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం కమలాపురం గ్రామంలో రూ.5 కోట్లతో నిర్మిస్తున్న బీటీ రహదారులకు శంఖుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అనంతరం కమలాపురం నుంచి అయ్యగారిపల్లి వరకు రూ. 2 కోట్లు, కమలాపురం నుంచి అమ్మపేట వెలిగొండ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు రూ. 3 కోట్లతో బీటీ రహదారుల నిర్మాణ పనులకు శంఖుస్థాపన అలాగే కమలాపురం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసేందుకు వచ్చిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు భారీ గజమాలతో భట్టి విక్రమార్క ని సత్కరించిన కమలాపురం వాసులు. బాణాసంచా పేలుస్తూ పూల వర్షం కురిపిస్తూ భట్టి విక్రమార్కపై తమ అభిమానాన్ని చాటుకున్న కమలాపురం ప్రజలు దారి పొడుగునా ఉపముఖ్యమంత్రి వెంట బారులు తీరి నడిచిన గ్రామస్తులు అనంతరం కమలాపురం గ్రామంలో 4 కోట్ల 65 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న బీటీ రహదారులకు శంఖుస్థాపన చేసి, కమలాపురం ఎస్సీ కాలనీ నుంచి పమ్మి వరకు 2 కోట్ల 40 లక్షల రూపాయలు, కమలాపురం నుంచి జిల్లేడుగడ్డ వరకు 2 కోట్ల 25 లక్షల రూపాయలతో బీటీ రహదారుల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.మధిర నియోజకవర్గం అనంతరం పమ్మి రెవిన్యూ పరిధిలోని మల్లన్నపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన 132/33 కేవీ సబ్ స్టేషన్ ను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ కార్యక్రమంలో మండల అధికారులు,అభిమానులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మండల జిల్లా నాయకులు తదితరులు ఉన్నారు.

# కాజీపేట బస్టాండ్ నిర్మాణంకై రైల్వే భూమిని కేటాయించాలి

**తరలించిన క్రూ లింకులను వెనక్కిరప్పించాలి**

**రైల్వే భూమిలో షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణం చేయాలి**

**విభజన హామీల పరంగా రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేపట్టాలి**

**బోడగుట్ట వరకు రైల్వే ప్లాట్ ఫామ్ లను పెంచాలి**

**ఓట్లు ఎజెండాగా కాజీపేట బస్టాండ్‌ను వాడుకున్నారు**

**కాజీపేట రైల్వే జంక్షన్ అభివృద్ధికి పార్టీలకతీతంగా కలిసి రావాలి**

**పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని**



వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: కాజీపేట ప్రజలకు బస్టాండ్ లేక పోవడం వలన ప్రజలు ఎన్నో అసౌకర్యాలకు గురవుతున్నారని గత కొన్ని ఏళ్లుగా బస్టాండ్ నిర్మాణానికి పలు రాజకీయ పార్టీల నాయకులు ఎన్నో ఉద్యమాలు చేసి తద్వారా ఎమ్మెల్యేలు మంత్రులు అయ్యారని తర్వాత బస్టాండ్ నిర్మాణం విస్మరించారని.. కాజీపేట ప్రజల సౌకర్యార్థం మరియు రైల్వే జంక్షన్ కు ప్రయాణికులు చేరుకోవాలన్న బస్టాండ్ సౌకర్యంతో రైల్వే కూడా ఆదాయం మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని రైల్వే ప్రిమిసెస్లో ఒక ఎకరం భూమిని కేటాయించగలరని కోరుతూ సికింద్రాబాద్ రైల్ నిలయంలో సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు. ఉత్తర దక్షిణాది రాష్ట్రాలకు కాజీపేట రైల్వే జంక్షన్ ఒక ముఖ్య కూడలిగా ఉన్నదని రైల్వే జంక్షన్ నుండి ప్రయాణికులకు మరియు రైల్వే స్టేషన్ కు చేరుకోవాలన్న ప్రయాణికులకు సౌకర్యం కాజీపేటలో బస్టాండ్ ఏర్పాటు అవసరమని తద్వారా రైల్వేకు కూడా ఆదాయం పెరుగుతుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రైల్వే జీఎం కు వివరించారు. మరియు కాజీపేటలో క్రూ కంట్రోల్ విభాగాన్ని కొనసాగిస్తూ గతంలో ఇక్కడి నుండి తరలించిన క్రూ లింకులను వెనక్కిరప్పించాలని కాజీపేట లోని పలు విభాగాలను దశలవారీగా తరలించిన అన్నింటిని యధావిధిగా కాజీపేట రైల్వే జంక్షన్ లోనే కొనసాగించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తిచేశారు.

గ్రేటర్ వరంగల్ నగరంలో ట్రై సిటీస్ లో భాగంగా కాజీపేట పట్టణ ప్రాంతం ఒక ముఖ్యమైన ప్రదేశమని వరంగల్ హైదరాబాద్ హనుమకొండ జాతీయ రహదారికి కాజీపేట ముఖ ద్వారంగా ఉందని, హనుమకొండ జిల్లాకు రైల్వే జంక్షన్ కాజీపేట ప్రముఖ జాతీయస్థాయిలో గుర్తింపు పొంది ఉందని, చుట్టుపక్కల జిల్లాల కు మరియు గ్రామాలకు మండలాలకు ఇక్కడి నుండి ఎంతోమంది ప్రయాణికులు రోజు ప్రయాణం చేస్తూ ఉంటారని వారి సౌకర్యార్థం కాజీపేట బస్టాండ్ నిర్మాణం అనివార్యమని, గతంలో రాజకీయ పార్టీల నాయకులు ఓట్ల ఎజెండాగా మాత్రమే కాజీపేట బస్టాండ్ ను వాడుకున్నారని చిత్తశుద్ధిని చూపించలేదని కాజీపేట బస్టాండ్ కు ఎలాగైనా రైల్వే భూమిని ఒక ఎకరం కేటాయించగలరని రైల్వే జీఎం ను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కోరారు. కాజీపేట ప్రాంతంలో బస్టాండ్ నిర్మాణానికి భూమి రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతంలో ఇవ్వటం వలన ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందని జీఎంను నాయిని రాజేందర్ రెడ్డి కోరారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలో శనివారం రోజు సీఎం సహాయ నిధి చెక్కులను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పంపిణీ చేశారు.మొదటి రోజు బొమ్మలరామారం, తుర్కపల్లి,యాదగిరిగుట్ట,రాజపేట మండలాల లబ్ధిదారులకు పంపిణీ చేశారు. బొమ్మలరామారం మండలంలో 79 మందికి,తుర్కపల్లి మండలంలో 63 మందికి రాజపేట మండలంలో 76 మందికి,యాదగిరిగుట్ట పట్టణం,మండలంలో 114 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు.తొమ్మిది రోజుల పాటు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో అన్ని శాఖల పద్దుల పై పూర్తి స్థాయిలో చర్చలు కొనసాగాయని అన్నారు.ఆలేరు నియోజకవర్గంలో తాగు సాగు నీరు అందలేదన్నారు.అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధి కి నోచుకోలేదన్నారు.నవాబ్ పేట రిజర్వార్ ద్వారా నియోజకవర్గనికి నీరు అందిచాలని ప్రతిపాదన చేశామన్నారు. బస్వాపుర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం నియోజకవర్గంలోని పలు తాండలు, గ్రామాల భూములు కోల్పోయారాని,ఇంకా కూడా బాధితులకు నష్టపరిహారం అందలేదని,వారికి నష్టపరిహారం ఇవ్వలని ప్రభుత్వన్నీ కోరామన్నారు.గంధమల్ల చెరువు అభివృద్ధి చేసి పెద్దగా చేస్తే 10మండలాల వరకు సశ్యసమలం అవుతుందన్నారు.గంధమల్ల ప్రాజెక్టును 1.3 టిఎంసి,2 టిఎంసిల,వరకు ప్రాజెక్ట్ నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా పలు ప్రాంతాల్లో మిషన్ భగీరథ నీళ్లు అందియడం కోసం కూడా చర్యలు చేపట్టాలన్నారు.

1800కోట్లు రూపాయల తో యాదగిరిగుట్ట అభివృద్ధి జరిగిన స్థానికులు ఎవరు సంతోషంగా లేదన్నారు.యాదాద్రి అభివృద్ధి పేరుమీద భూములు గుంజుకోవడం జరిగిందని వారికి ఇప్పటికి పారితోషికం ఇవ్వలేదన్నారు. రైతు బీమా, రైతు భరోసా,కళ్యాణ లక్ష్మీ, షాధిముబారక్ చెక్కులు,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, ఎల్ఓసి చెక్కులను ఎప్పటికి అప్పుడు ప్రజలకు అందిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాల కోసం మాట్లాడితే యాదాద్రి ఆలయం కోసం మాట్లాడినట్టు మాటలను వక్రీకరించి బిజెపి నాయకులు చేసిన ధర్నా ను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఎన్నడూ యాదగిరిగుట్ట అభివృద్ధి కోసం మాట్లాడని నాయకులు ఇప్పుడు మాట్లాడటం విడ్డురంగా ఉందన్నారు. యాదాద్రి లో నుతంగా 1000గదులతో సత్రం నిర్మాణం చేయాలని సంబంధింత మంత్రిగారిని కోరడం జరిగిందన్నారు.యాదాద్రి ఆలయంలో అవినీతి అధికారులు,ఉద్యోగుల ను ఉపేక్షించేది లేదన్నారు.నిరంతరం ప్రజల్లో ఉంటూ,అభివృద్ధి, సేవలు చేస్తుంటే నిరాదరణ లేని ఆరోపణలు మంచిది కాదన్నారు.మొదటి తిరుపతిగా అభివృద్ధి చెందుతున్న యాదగిరిగుట్ట ఆలయానికి అందరూ సహకరించాలని కోరారు.



## అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన మహొత్సవం

వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట: ఐ సి డి ఎస్ ఆలే ప్రాజెక్ట్ లో భాగంగా శనివారం యాదగిరిగుట్ట మండలం పాత గుండ్లపల్లి అంగన్వాడి కేంద్రంలో సంవత్సరంలోపు చిన్నారులకు పాయసంతో చేసిన అన్నం తినిపించి. అన్నప్రాసన్న కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బిట్టు సరోజ హరీష్, ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు సంధ్యా, అంగన్వాడి టీచర్లు అక్తర్, అత్త హంసమ్మ, భర్త రాజు, కిషోర బాలికలు, తల్లులు స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు

## మల్లన్న గుట్ట పవిత్రతను కాపాడాలి

**జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు**



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఆగస్టు: 3: నవాబుపేట్ మండల్ కొల్లూరు గ్రామ శివారులోని మల్లన్న గుట్ట శివాలయ పవిత్రతను కాపాడాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు కొల్లూరు గ్రామనివాసి చింతలపురి జంగం ప్రదీప్ కుమార స్వామి తెలిపారు.పూర్వము నుండి మల్లన్న గుట్టలో వెలసిన శివాలయంలో గుట్ట చుట్టు పక్కల ఉన్న కొల్లూరు గ్రామ రైతులు,10 తండల గిరిజనులు ప్రతి సంవత్సరం శివరాత్రి రోజు అభిషేకం,పూజలు నిర్వహించే వారు.రోజు రోజు అభివృధి చెందుతున్న సందర్భంగా కొల్లూరు గ్రామ నివాసి జంగం నందీశ్వర్, చింతలపురి చిన్మయ సేవా సమితి పేరుతో శివాలయం సాకుతో మల్లన్న గుట్టను, ప్రభుత్వ గైరాన్ భూమిని కాజేయాలని ప్రయత్నం చేస్తున్నారని వారు తెలిపారు.పూర్వము నుండి మల్లన్న గుట్ట శివాలయంలో చింతలపురి జంగం పంచక్షరయ్య శివరాత్రి రోజు పూజలు చేసి వచ్చే భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసేవారు.పవిత్ర క్షేత్రం మల్లన్న గుట్టను,గుట్ట పక్కన ఉన్న ప్రభుత్వ గైరన్ భూమిని మల్లన్న గుట్టకు,శివాలయం కు సంబంధం లేని జంగం నందిశ్వర్ కాజేయలని ప్రయత్నం చేస్తున్న వ్యక్తికి ప్రభుత్వ గైరెన్ భూమిని ఇవ్వకుండ గ్రామ, తాండ ప్రజలకు ఉండేటట్లు చూడాలని వారు ప్రదీప్ కుమార్ కలెక్టర్‌ను కోరారు.

## కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొన్న జిల్లా విద్యాధికారి శంకర్

వాయిస్ టుడే ఆగస్ట్ 03: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాలలను అకస్మిక తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, ఎంఈవో శంకర్ తో కలిసి పరిశీలించారు. అనంతరం కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొని ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన కాంప్లెక్స్ సమావేశంలో ఉపాధ్యాయులు ఉద్దేశించి సక్రమంగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల్లో అభ్యసన ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని కోరారు.

